www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -359 సోమవారం 6 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ
# కొత్త హైకోర్టు.

శంకుస్థాపన చేసిన సీజేఐ-రాజేంద్రనగర్‌లో తెలంగాణ హైకోర్టు జోన్--2 భవనానికి శంకుస్థాపన

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా కార్యక్రమం

ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కొత్త భవనం నిలుస్తుందన్న సీఎం రేవంత్



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 05 (ప్రజావినికిడి):** రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ లక్ష్యాల విషయంలో ఏకీభవించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలనేవి ఐచ్ఛికం కాదనీ, అత్యవసరమేననీ, వాటిని బలోపేతం చేయటం తప్పనిసరి అని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని బుద్వేల్‌లో రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి జస్టిస్ సూర్యాకాంత్ మిగతా2లో...

## అమెరికాకు మరో
# ఎదురు దెబ్బ

రెస్క్యూ విమానాన్ని కూల్చేసిన ఇరాన్..ఐదుగురు మృతి

దిగిరాకుంటే నరకమే : ట్రంప్ అల్టిమేటం

పట్టించుకోని టెహ్రాన్

గల్ఫ్‌పై కొనసాగుతున్న దాడులు



**ఇరాన్, ఏప్రిల్ 05 (ప్రజావినికిడి: ):**ఇరాన్‌పై సాగిస్తున్న యుద్ధంలో అమెరికా దళాలకు మరో ఎదురు దెబ్బ తగిలింది. అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ యుద్ధ విమానాన్ని ఇరాన్ కూల్చేయడం, దానిలో ఉన్న ఇద్దరు పైలట్లలో ఒకరు గల్లంతైన విషయం తెలిసిందే. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టిన రెస్క్యూ విమానాన్ని కూడా కూల్చేశామని మిగతా2లో...

## తెలంగాణ
# సక్సెస్‌ఫుల్ స్టార్టప్

ఏఐ, లైఫ్‌సైన్సెస్, ఫిన్‌టెక్, అగ్రిటెక్ తదితర రంగాల సమ్మేళనంతోనే వృద్ధి సాధ్యం

విదేశాల్లోని మన విద్యార్థులు, నిపుణులు భారత అభివృద్ధిలో భాగస్వాములు కావాలి


కొలంబియా బిజినెస్ స్కూల్ 'ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్'లో కేటీఆర్ ప్రసంగం



2లో.

# విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

- అసోం సభలో రాహుల్ గాంధీ విమర్శ



**గౌహతీ ఏప్రిల్ 05 (ప్రజావినికిడి):**ప్రజల మధ్యన విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ విద్వేషం వ్యాప్తి చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో అసోంలోని బిశ్వనాథ్ చరియాలీలో ఆదివారం నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను విద్వేషం విరజిమ్మే నేతగా ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే.. హిమంత క్షమాపణలు కోరినా.. వదిలిపెట్టబోమని, చట్టపరంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని

# ఎల్పీజీ కష్టాలు

కిలో రూ.500కి చేరిక

భారంగా 'ఛోటా' సిలిండర్

పేదలు, వలస కార్మికులకు తప్పని తిప్పలు

బ్లాక్ మార్కెట్ దందాను కట్టడి చేయలేని ప్రభుత్వాలు



2లో



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఎల్పీజీ కష్టాలు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 05 (ప్రజావినికిడి):**మధ్యప్రాచ్య యుద్ధం వల్ల ఎల్పీజీ సరఫరా తీవ్రంగా ప్రభావితమైంది. 14.2 కిలోల గృహ సిలిండర్ బ్లాక్ మార్కెట్‌లో రూ.3000 వరకు అమ్ముడవుతోంది. అధికార ధర మాత్రం రూ.914 మాత్రమే. 5 కిలోల సిలిండర్ రీఫిల్ ధర కిలోకు రూ.400–500కు పెరిగింది. ఈ పరిస్థితిలో చిన్న సిలిండర్ ధర పెద్దదాని కంటే ఎక్కువైంది. అందుకే 'ఛోటా' సిలిండర్ ఇప్పుడు 'పెద్దది'గా మారిందని భావిస్తున్నారు. వలసకార్మికులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు ఈ ఐదు కిలోల సిలిండర్‌పై ఆధార పడుతుంటారు. కానీ ప్రస్తుత ధరల వల్ల రీఫిల్ చేయించడం మోయలేని భారంగా మారుతోంది. నోయిడాకు చెందిన పునీత్‌కుమార్ తన పాత ఐదు కిలోల చోటు సిలిండర్‌ను తిరిగి ఉపయోగించాలని భావించాడు. కానీ ఎల్పీజీ కొరత కారణంగా దాన్ని రీఫిల్ చేయించుకోలేకపోయాడు. ధరలు చాలా ఎక్కువగా ఉండటంతో, సాధారణ 14 కిలోల సిలిండర్ కోసం వేచి ఉండడమే మంచిదనుకున్నాడు. నోయిడాలోని రాహుల్ రంజన్ కూడా కిలోకు రూ.400 చెల్లించాలని అడిగారని చెప్పారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) చట్టబద్ధంగా 'చోటు', 'మినీ', 'అప్పు' అనే ఐదు కిలోల సిలిండర్లను అందిస్తున్నాయి. కానీ వాటి లభ్యత సమస్యగా మారడం ఆందోళనకరమని విశ్లేషకులు చెప్తున్నారు. ప్రభుత్వం సరఫరా నిలకడగా ఉంటుందని చెప్పినా.. చాలా చోట్ల పది నుంచి 45 రోజుల వరకు సిలిండర్ డెలివరీ ఆలస్యం జరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఎల్పీజీ కోసం ప్రజలు గొడవలకు దిగిన ఘటనలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా చిన్న సిలిండర్‌పై ఆధారపడే వలస కార్మికులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. అధిక ధరల కారణంగా కొంతమంది తమ గ్రామాలకు తిరిగి వెళ్లిపోయారు. నోయిడాలోని ఒక స్ట్రీట్ ఫుడ్ విక్రేత గ్యాస్ కొనలేక బొగ్గు స్టవ్‌కు మారాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఆ తర్వాత అతను స్వగ్రామానికి వెళ్లిపోయాడు. చిన్న సిలిండర్ ఒకప్పుడు మధ్యతరగతి వారికి గుర్తుగా ఉండేది.ఇప్పుడు అదే పేదలకు జీవనాధారం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో దాన్ని పొందడం కష్టమైంది. ముంబయి, ఢిల్లీ వంటి నగరాల్లో చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు ఈ సిలిండర్లపై ఆధారపడుతుంటారు. కానీ ఇప్పుడు వాటి రీఫిల్ ధరలు అధికంగా ఉండటంతో వ్యాపారం కొనసాగించడం కష్టమవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్ దందా సాగుతోంది. పోలీసులు బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్తున్నా.. అక్రమ దందా మాత్రం ఆగటం లేదు. ప్రభుత్వం ఈ మినీ సిలిండర్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. వలస కార్మికులకు 30,000 సిలిండర్లు పంపిణీ చేశారు. మార్చి 23 తర్వాత 3.9 లక్షల సిలిండర్లు అమ్ముడయ్యాయి. అయితే ధర కూడా పెరిగి రూ.649కు ఎగబాకింది. ఈ సిలిండర్లు సులభంగా పొందవచ్చని కంపెనీలు చెప్తున్నా.. వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. చాలా చోట్ల అవి అందుబాటులో లేవని ప్రజలు చెప్తున్నారు. బుకింగ్ చేసినా స్టాక్ లేదని చెప్పడం, హెల్ప్‌లైన్ పని చేయకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో ప్రజలు ప్రభుత్వాలు, అధికార యంత్రాంగాల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాకు మరో ఎదురు దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ రివల్యూషనరీ గార్డులు ప్రకటించారు. పైలట్‌ను రక్షించామంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన తర్వాత ఇరాన్ మీడియా ఓ వార్తను అందిం చింది. దాని ప్రకారం...కూలిపోయిన యుద్ధ విమానానికి చెందిన పైలట్ కోసం గాలింపు జరుపుతున్న అమెరికా రెస్క్యూ విమానం సీ–130ని ఇస్ఫహాన్ దక్షిణ ప్రాంతంలో ఐఆర్‌జీసీ ధ్వంసం చేసింది. ఖతార్ మీడియా కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. గాలింపు చర్యలు చేపట్టిన విమానాలకు రీఫ్యూయలింగ్ చేయడానికి సీ–130 వచ్చింది. అయితే అందులోని సిబ్బంది ఏమైందీ తెలియలేదు. గాలింపు సమయంలో ఇరాన్ దళాలు అనేక అమెరికా విమానాలను ధ్వంసం చేశాయి. ఈ సందర్భంగా ఇరాన్ దళాలు జరిపిన దాడులలో ఐదుగురు చనిపోయారు. కూల్చివేతకు గురైన వాటిలో సీ–130 విమానంతో పాటు రెండు బ్లాక్‌హాక్ హెలికాప్టర్లు కూడా ఉన్నాయి.**పైలట్‌ను రక్షించాం : ట్రంప్** ఇరాన్‌లో చిక్కుపోయిన రెండో పైలట్‌ను రక్షించామని, ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్ అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వతాల్లో అతనిని గుర్తించారని, ప్రస్తు తం అతను అమెరికా బలగాల రక్షణలో ఉన్నాడని తెలిపా రు. పైలట్‌ను తీసుకొని రావడానికి ప్రపంచంలోనే అత్యం త ప్రాణాంతక ఆయుధాలతో అనేక విమానాలను పంపా మన్నారు. పైలట్ గాయపడినప్పటికీ కోలుకుంటు న్నాడని చెప్పారు.**ఇరాన్ సీనియర్ అధికారులను చంపేశాం** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై జరిపిన దాడులలో ఆ దేశానికి చెందిన పలువురు సీనియర్ సైనికాధికారులు చనిపోయారని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. దాడికి సంబంధించి ఒక నిమిషం ఏడు సెకన్ల నిడివి కలిగిన వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. అందులో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. ఆకాశంలో దట్టమైన పొగలు అలము కున్నాయి. అయితే ఈ దాడులు ఎప్పుడు జరిగిందీ ట్రంప్ వెల్లడించలేదు. తమతో ఒప్పందం చేసుకొని, హర్మూజ్ జలసంధిని తెరవని పక్షంలో నరకాన్ని చవిచూడాల్సి ఉంటుందంటూ హెచ్చరిక జారీ చేసిన తర్వాత ట్రంప్ ఈ వీడియోను విడుదల చేయడం గమనార్హం. ఇరాన్ కూడా ఈ దాడులపై ఇంతవరకూ స్పందించలేదు. ఇదిలావుండగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన ఇరాన్ కమాండర్ ఖస్సెమ్ సోలైమని బంధువుగా గుర్తించిన ఓ మహిళ శాశ్వత నివాస హోదాను అమెరికా రద్దు చేసింది. సొలైమని బంధువు హమిదెహ్ సొలైమని అఫ్షర్‌ను, ఆమె కుమార్తెను ఇమ్మిగేషన్ అధికారులు నిర్బంధించారని, వారిని దేశం నుంచి బయటికి పంపే ప్రయత్నం జరుగుతోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో చెప్పారు.**కువైట్ చమురు సెక్టార్ కాంప్లెక్స్‌పై ఇరాన్ దాడి** గల్ఫ్‌లోని కువైట్‌పై ఇరాన్ ఆదివారం విరుచుకు పడింది. షువైఖ్ చమురు సెక్టార్ ప్రాంగణంపై డ్రోన్ దాడి జరిపింది.

# రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు.

(మొదటి పేజీ తరువాయి)





శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలో నే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాలన్నింటినీ సకల సౌకర్యాలతో ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించటం అభినందనీయమన్నారు. న్యాయవ్యవస్థ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. మనం సిద్ధాంతం నుంచి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందనీ, నేర్చుకోవడం మానేస్తే న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆగిపోతుందని వివరించారు. హైకోర్టు ఆడిటోరియంలో జిల్లాల న్యాయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదనీ, భద్రపరిచిన, అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పునూ బలోపేతం చేస్తాయని చెప్పారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వటం హర్షణీయమంటూ ప్రభుత్వ ప్రణాళికను ప్రసంసించారు. సుస్థిర మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారన్నారు. ఈ భవనం తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం కాబట్టి ఈ భూమిని గౌరవించాలని సూచించారు. కొత్త భవనం కోసం వందెకరాలు కేటాయించడమేగాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ ధన్యవాదాలు తెలిపారు.రాబోయే వందేండ్ల పాటు సేవలందించేలా రూపొందించిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేండ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన చేసిన జోన్–1 పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జోన్–2 కూడా మరో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఉజ్జల్ భూయాన్, ఎస్‌వీ భట్టి, అలోక్ అరధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ వికాస్‌రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌జీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ భవన నిర్మాణ డ్రాయింగ్‌లు, కోర్టు నమూనాలను సీజేఐ, సీఎం తదితరులు పరిశీలించారు. **ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం : సీఎం రేవంత్‌రెడ్డి** కోర్టును నిర్మిస్తే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్టే. గుడి, మసీదు, చర్చి కంటే ఎక్కువగా అన్ని మతాల వారందరికీ ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. తన ప్రజా జీవితంలో ఈ శంకుస్థాపన సందర్భాన్ని ఒక అరుదైన, చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది.

# విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ అన్నారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా రాహుల్ పేర్కొన్నారు. అసోంకు చెందిన సుప్రసిద్ధ గాయకుడు, కీర్తిశేషులు జుబిన్ గర్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదన్నారు.తమ కాంగ్రెస్ పార్టీ భావజాలం కూడా అలాంటిదేనని, ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే తమ సిద్ధాంతమని తెలిపారు. అస్సాంలో తాము అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో దోషులను 100 రోజుల్లోగా శిక్షిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక తరగతులకు షెడ్యూలు తెగ (ఎస్టీ) హోదా ఇస్తామని, తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిమంత నేతృత్వంలోని బీజేపీ సర్కారు రాష్ట్ర ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వద్ద ఉందన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని ఢిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని బీజేపీ ఏటీఎంగా మార్చేశారని విమర్శించారు.

# నేడు బిజెపి ఆవిర్భావ దినోత్సవం




**హైదరాబాద్ ఏప్రిల్ 05 (ప్రజావినికిడి):** బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమ వారం (6న) పార్టీ శ్రేణులు పార్టీ నిర్దేశిం చిన వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని, ఇంటి యజమాని అనుమతితో వారి ఇంటిపై పార్టీ జెండా ఎగుర వేయాలని ఆయన సూచించారు. దీంతో జాతీయ గౌరవ భావన, ప్రజా భాగస్వామ్యం, పార్టీ పట్ల ప్రజల ఆత్మీయ అనుబంధం మరింత బలపడుతోంది. అనేక ప్రాంతాల్లో ఈ కార్యక్రమానికి ఎంతో సానుకూల స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు.దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు ఘనంగా జరుపుకోనున్నారని ఆయన చెప్పారు. వేడుకలకు ముందు రోజే ప్రతి బూత్‌లో, ప్రతి ప్రాంతంలో పార్టీ కార్యకర్తలు ఇప్పటికే పార్టీ జెండాను ఆవిష్కరించడం ప్రారంభించి, పార్టీ సందేశాన్ని ప్రజల్లోకితీసుకెళ్ళడం సంతోషకరమని అన్నారు.బిజెపి కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని జాతీయ సేవ, జాతీయత, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిబద్ధత అనే విలువలతో ముందుకు సాగే ఒక మహత్తర జాతీయ ఉద్యమం అని పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త దేశం ముందు – పార్టీ తరువాత – స్వయం చివర అనే భావంతో, పార్టీ సిద్ధాంతాలను మరింతగా ప్రజల కు చేరువ చేసే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు. నలభై ఐదు సంవత్స రాలు పూర్తి చేసుకుని నలభై ఆరు సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తమ పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా నిలవడం మనందరికీ గర్వకారణం అని ఆయన వివరించారు. గతంలో జనసంఘ్‌గా ప్రారంభమైన ఈ ప్రయాణం, 1980లో ముంబైలో అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుకుని, తన సిద్ధాంత బలం, క్రమశిక్షణ గల కార్యకర్తల శ్రమ, జాతీయ సేవ పట్ల అచంచల నిబద్ధతతో ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని రాంచందర్ రావు వివరించారు.దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చామని, అంతేకాక, రాబోయే కాలంలో కూడా మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రజలు నిర్ణయించుకున్నట్టుగా స్పష్టంగా కనిపిస్తున్నదని ఆయన తెలిపారు. అటల్ బిహారీ వాజపే యి, నరేంద్ర మోదీ దేశ ప్రధాన మంత్రులైన తర్వాతనే భారత్ నిజమైన ఆర్థిక మార్పును, అభివృద్ధి యొక్క కొత్త యుగాన్ని చూడడం ప్రారంభించిందని ఆయన వివరించారు. వారిరువురి నాయకత్వం దేశానికి కొత్త దిశను చూపి, అభివృద్ధిని వేగవంతం చేసి, మరింత బలమైన, ఆత్మనిర్భరమైన, అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి పునాది వేసిందని రాంచందర్ రావు తెలిపారు.

# తెలంగాణ సక్సెస్‌ఫుల్ స్టార్టప్

**హైదరాబాద్ ఏప్రిల్ 05 (ప్రజావినికిడి):**స్వతంత్ర భారతదేశంలో అత్యంత విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అభివర్ణించారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ప్రతిష్టాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్‌లో జరిగిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని ఆయన వివరించారు. తెలంగాణ ఏర్పాటు తర్వా త దశాబ్ద కాలం పాటు జరిగిన అభివృద్ధి గురించి కెటిఆర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ పోరాటం ద్వారా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్క రణలు, ఆర్థిక వృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనం. తాము అవకాశాల కోసం ఎదురు చూడలేదు అని, వాటిని అందిపుచ్చుకునేందుకు అద్భుతమైన పాలసీలను తయారు చేశామని తెలిపారు.

# ఆప్ నేతలకు రాఘవ చద్దా కౌంటర్

**న్యూఢిల్లీ ఏప్రిల్ 05 (ప్రజావినికిడి):**



పంజాబ్ వేదికగా ఆమ్ ఆద్మీపార్టీలో సంక్షోభం ముదిరింది. ఆప్ రాజ్యసభ సభ్యులు ఎంపి రాఘవ చద్దా ఆదివారం పార్టీ నాయకత్వంపై ఎదురుదాడికి దిగారు. సినిమా అయిపోలేదు. ఇంకా మిగిలే ఉంది. పైగా ఇప్పుడే అసలు సినిమా అంటూ వీడియోలు విడుదల చేశారు. పార్లమెంట్‌లో పంజాబ్ సమస్యలను రాఘవ ప్రస్తావించడం లేదనే పార్టీ అంతర్గత వాదనను ఆయన తోసిపుచ్చారు. పార్లమెంట్‌లో తన ప్రసంగాలను తెలియచేస్తూ తాజాగా మూడు నిమిషాల వీడియోను వెలువరించారు. నిజానిజాలు ఈ దృశ్య శ్రవణ సాధనాలు తెలియచేస్తామని స్పందించారు. తనకు వ్యతిరేకంగా పార్టీలో తప్పుడు కథలతో ప్రచారానికి దిగుతున్నారని, దీనికి తాను ప్రతిస్పందన ఇచ్చుకోవల్సి ఉంటుందని తెలిపారు. రాజ్యసభలో ఆప్ ఉపనేత పదవి నుంచి ఇటీవల ఆయనను తొలిగించారు. ఇది వివాదాస్పదం అయింది. పంజాబ్ విషయాలను తాను ప్రస్తావించడం లేదని చెప్పడం కించపర్చడమే అని పేర్కొన్నారు. పంజాబ్ తనకు ఓ మైక్ అనుకోరాదని, అంతకు మించి ఓ ఇల్లు, తన ఆత్మ అని తెలిపిన రాఘవ పంజాబ్ కోసం స్పందించడం తన బాధ్యత అని తేల్చిచెప్పారు. రైతులకు కనీస మద్దతు ధరలు, భగత్ సింగ్‌కు భారత్ రత్న, భూగర్భ జలాల తగ్గుముఖం, నన్‌కానా సాహిబ్ కారిడార్ వంటి విషయాలపై మాట్లాడానని తెలిపారు. సంబంధిత వీడియోలు అందరి ముందుంచుతున్నాను మిత్రమా అని సవాలు విసిరారు. పంజాబ్ ఎమ్మెల్యేలు ఎన్నుకోవడం వల్లనే రాజ్యసభకు చద్దా వెళ్లారని, అయితే ఆయన పల్లెతు మాట కూడా పంజాబ్ కోసం మాట్లాడటం లేదని పంజాబ్‌లోని ఆప్ నాయకత్వం విమర్శిస్తోంది. ఆయన మౌనం దేనికి సంకేతం అని పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా, ఆప్ పంజాబ్ విభాగం అధ్యక్షులు అమన్ ఆరోరా , సీనియర్ నేత కుల్దీప్ సింగ్ ధాలీవాల్ చేస్తున్న విమర్శలకు ఇప్పుడు గౌరవప్రదంగానే రాఘవ కౌంటర్ ఇచ్చారు.

# నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల భూకుంభకోణం

**హైదరాబాద్,ఏప్రిల్ 05 (ప్రజావినికిడి):** హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో రూ.ఏడు వేల కోట్ల విలువైన భూకుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. అక్కడ సర్వేనెంబర్ 613 (కొత్త సర్వే నెంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారని అన్నారు. ఈ కుంభకోణం వెనుక ప్రభుత్వ పెద్దలు, మంత్రులున్నారని ఆరోపించారు. అందుకే రక్షకులే భక్షకులుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములుగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు లేఖ రాస్తే నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారని గుర్తు చేశారు.కౌసల్య, మమత వంటి మహిళా రైతులు 40 ఏండ్లుగా ఆ భూమినే నమ్ముకుని బతుకుతున్నారని వివరించారు. వారికి రూ.ఐదు లక్షలు, రూ.పది లక్షలు ఆశ చూపి వెళ్లగొట్టాలని చూస్తున్నారనీ, బోర్లు, కంచెలను ధ్వంసం చేశారని అన్నారు. నాదర్‌గుల్ భూములు శివరాజ్ బహదూర్‌వేనని ఆయన చెప్పినా 2005లోనే ఆర్డీవో ప్రభుత్వ భూమి అని స్పష్టం చేశారని చెప్పారు. 2017లో హైకోర్టు కూడా ఇది ప్రభుత్వ భూమి అంటూ



చెప్పిందన్నారు. ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలుండే అవకాశం లేదనీ, అయినా 2016లో శివరాజ్ బహదూర్ ఆ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ కంపెనీలకు విక్రయించారని అన్నారు. చట్టంలోని సెక్షన్ ఎనిమిది, సెక్షన్ 17 ప్రకారం ల్యాండ్ సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా భూములను అమ్మే హక్కు లేదన్నారు.ఆ విక్రయాలు చెల్లవనీ, ఇది సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉంటుందని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారని గుర్తు చేశారు. ఆర్డీవో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆ కంపెనీలు హైకోర్టుకు వెళ్తే ఆర్డీవో నిర్ణయమే సరైనదనీ, ఆ భూముల క్రయవిక్రయాలు చెల్లవని సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ స్పష్టం చేశాయని వివరించారు. అమ్మిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారనీ, ప్రస్తుతం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం వద్ద ఆ కేసు మంగళవారం విచారణకు రానుందని అన్నారు. భూభారతి పోర్టల్‌లో చూసినా అది ప్రభుత్వ భూమి ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గానే చూపిస్తోందని వివరించారు.చెరువులను కాపాడుతున్నానని చెప్పే రేవంత్‌రెడ్డికి నాదర్‌గుల్ భూకబ్జాలు కనిపించడం లేదా?అని ప్రశ్నించారు. ఈ భారీ భూ కుంభకోణం, భూ కబ్జా కంపెనీల వెనుక రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబమే ఉందని ఆరోపించారు. పేదల ఇండ్లు కూలగొట్టే 'హైడ్రా'కు అధికార పార్టీ నేతల కబ్జాలు, చెరువుల ఆక్రమణలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జాదారులను అరెస్ట్ చేసి, రైతులను భూముల్లోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. నాదర్‌గుల్ భూములపై సోమవారం ఉదయం వరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి అక్కడికి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం 6 ఏప్రిల్ 2026

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం :కొమ్ము బాబు





**ఎల్బీనగర్,ఏప్రిల్ 5(ప్రజావినికిడి):**
బాబు జగ్జీవన్ రామ్ యొక్క 119వ జయంతి ఉత్సవాలు ఎల్బీనగర్లో మహనీయుల కూడలి వద్ద ఘనగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొమ్ము బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ యొక్క ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.
బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మహనీయుల యొక్క చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. యువత వారి అడుగుజాడల్లో నడవాలన్నారు.
మహనీయుల త్యాగాల వల్లనే బహుజనులు చట్టసభల్లో అడుగుపెడుతున్నారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ జయంతి వర్ధంతి ఉత్సవాల ఐక్యవేదిక చైర్మన్ ఆడాల రమేష్,ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధ్యావాని నరసింహ,ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జీడి నరసింహ, నాసరపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ఎల్బీనగర్ లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారు.ఈ సందర్భంలో వారికి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను.బడుగు,బలహీనవర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులు.గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు,పరిపాలన నిపుణుడు అయిన ఆయన,జాతీయ నాయకుడిగా,పార్లమెంట్ సభ్యుడిగా,కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు.ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారు.అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆడాల రమేష్,చింతల రవికుమార్,నర్సింహా,ప్రకాష్ పాల్గొన్నారు.

# నేడు పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు




**ప్రజావినికిడి, (నాంపల్లి):** హైదరాబాద్ జిల్లా క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం,ఇండోర్ స్టేడియంలో జరుగనున్నట్టు హైదరాబాద్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ అఖిల్ కుమార్ గౌడ్, అధ్యక్షుడు కే.మోహన్ తెలిపారు.ఈ పోటీల్లో దాదాపు 200 మంది సబ్ జూనియర్స్, జూనియర్స్, మాస్టర్స్ పాల్గొంటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలను గత 45 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి ఇంకా ప్రోత్సాహం లభిస్తే తెలంగాణ యువకులను, యువతులను మంచి క్రీడాకారులుగా గుర్తించే దిశగా చేయవచ్చన్నారు. ఈ నెల 18,19వ తేదీన సనత్ నగర్ లోని క్రీడా భవనంలో, జాతీయ పోటీలు ఆంధ్రప్రదేశ్ అమలాపురంలో మే 15 నుండి 20వ తేదీ వరకు జరుగునున్నట్టు స్పష్టం చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కే.మోహన్ రెడ్డి, సెక్రటరీ కే దయానంద్ రెడ్డి, ట్రెజరర్ ఆర్.ఉదయ్ కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ త్యాగరాజు,వైస్ ప్రెసిడెంట్ సుజిత్ కుమార్,జోసెఫ్ జెమ్స్, ఎం.నాగరాజు, ఎంజి సునీల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బీరమయ్య జాతర



జాతరలో హెల్త్ క్యాంపు



లోటపెట గండిలో బీరమయ్య జాతర

**వాజేడు, (ప్రజావినికిడి):**
తెలంగాణ సతీస్గడ్ సరిహద్దు ప్రాంతం, లోటపెటగండి వద్ద వెలసిన భీష్మ శంకరుడు టబీరమయ్యఉ జాతర అంగరంగ వైభవంగా జరిగింది ఈ జాతర శనివారం సాయంత్రం మొదలై ఆదివారం సాయంత్రం ముగుస్తుంది జాతరకు తెలంగాణ తో పాటు సతీస్గడ్, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు పాల్గొంటారు. జాతరకు వాజేడు మండలం టేకులగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామ పెద్దలు యువకులు మహిళల సహకారంతో ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

**జాతరలో హెల్త్ క్యాంపు**
బీరమయ్య జాతర సందర్భంగా పేరూరు డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది.
ఈ శిబిరం నందు 120 మందికి వివిధ చిరు వ్యాధులకు చికిత్స చేయడం జరిగినది
వేసవికాలం,ఎండ తీవ్రత ఎక్కువ ఉండడం వలన వడదెబ్బ కొట్టి అవకాశం ఉన్నందున తగుజాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సూచనలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఫార్మసీ ఆఫీసర్ యాలం సతీష్, హెల్త్ అసిస్టెంట్లు శ్రీను,జయంతి, ల్యాబ్ టెక్నీషియన్ గురుదేవ్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# బండి శ్యామ్ గౌడ్ అమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్యామ్ గౌడ్ అమ్మ కి.శే,బండి శారద కి దశదినకర్మ కార్యక్రమం లో పాల్గొని చిత్రపటానికి పూల మాల వేసి ఘననివాళులు అర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్పోర్ట్స్ హాకథాన్‌లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఘన విజయం




**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'స్పోర్ట్స్ హాకథాన్'లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబర్చి పలు పతకాలను కైవసంశీ చేసుకున్నారు. సుమారు 20కి పైగా క్రీడా విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో మ్యాచ్ పాయింట్ అకాడమీకి చెందిన యువ షట్లర్లు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు.
అండర్-9 విభాగం సాన్వి చేలూరి అసాధారణ ప్రతిభను చాటి అండర్-9 సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో టైటిళ్లను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది.
అండర్-13 బాలుర విభాగం శ్రీ లిఖిత్,అద్వైత్ సంబరి జోడి అద్భుతమైన సమన్వయంతో ఆడి ఫైనల్స్‌కు చేరుకుని,రన్నరప్ (వెండి పతకం) స్థానాన్ని దక్కించుకున్నారు.
అండర్-15 బాలికల విభాగం: ఈ టోర్నీలో సాన్వి లట్టాల ప్రదర్శన హైలైట్‌గా నిలిచింది. సెమీఫైనల్‌లో ఒడిశా క్రీడాకారిణి అర్చిసా పండాపై 15-07తో విజయం సాధించిన సాన్వి, ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో సాయి గచ్చిబౌలికి చెందిన టాప్ ర్యాంకర్ తనిష్ట శ్రీనివాస్‌పై 15-11 స్కోరుతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచింది.ఈ సందర్భంగా క్రీడాకారుల విజయంపై అకాడమీ హెడ్ కోచ్,జాతీయ స్థాయి క్రీడాకారుడు వేణు ముప్పాల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,మా అకాడమీ శిక్షణ నాణ్యతకు ఈ విజయాలే నిదర్శనం.యువ క్రీడాకారులను ఛాంపియన్‌లుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. క్రీడాకారుల్లో క్రమశిక్షణ, నైపుణ్యాన్ని పెంచేందుకు మేము నిరంతరం కృషి చేస్తాం,అని తెలిపారు.




వేసవి సెలవులను పురస్కరించుకుని మ్యాచ్ పాయింట్ అకాడమీ ఏప్రిల్ 5 నుండి జూన్ 5 వరకు ప్రత్యేక 'సమ్మర్ కోచింగ్ క్యాంప్'ను నిర్వహిస్తోంది. ప్రొఫెషనల్ శిక్షణ పొందాలనుకునే ఆసక్తిగల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అకాడమీ యాజమాన్యం కోరింది.

# ప్రగతి నగర్ లో అవిఘ్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ లో అవిఙ్ఞా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో సేవాభావంతో కూడుకున్న కార్యక్రమమని, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన అవిఙ్ఞా ఫౌండేషన్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.అలాగే సమాజంలో సేవా భావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# షాద్ నగర్ దళిత యువ నేత జాం గారి రవి ఆధ్వర్యంలో
# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకలు






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి పునస్కరించుకొని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నేత జాంగారి రవి ఆధ్వర్యంలో బ్లాక్ ఆఫీస్ ముందు వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధాన మంత్రి 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్సరాలు పార్లమెంట్ సభ్యులుగా,కార్మిక,రక్షణ వ్యవసాయ శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత,గొప్ప పరిపాలనాద్యక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రైటర్ అయితే,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక ఫైటర్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కుల కోసం పోరాటంచేసి హక్కులను తీసుకవస్తె వాటిని అమలు అయ్యే విధంగా పార్లమెంట్లో మంత్రిగా ఉండి,
ఆ చట్టం అమలు చేసిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి దక్కుతుంది అని అన్నారు. దేశానికి సుధీర్గ కాలం సేవలు అందించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని,రాజకీయ నిర్మాణంలో బాగాస్వామి, రిజర్వేషన్ ప్రక్రియ లో ప్రధాన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆర్థికంగా మన దేశం ముందుకు వెళ్ళాడానికి దేశ పరిపాలన రంగంల్లో ఎన్నో సేవలు చేశారు అని తెలిపారు.
చైనా,పాకిసస్తాన్ యుద్ధం లో రక్షణ శాఖ మంత్రి గా కీలక పాత్ర పోషించారు అని అన్నారు. భారత దేశ ప్రముఖులలో అత్యున్నత స్థాయిలో మొదటి వరుసలో నిలుస్తారు జగ్జీవన్ రామ్ అని అన్నారు.
షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ,భారత మాజీ ఉపప్రదాని గా,
ఈ దేశంలో 40 ఏండ్ల సుదీర్ఘ పార్ల మెంటరియన్ బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు ఈ దేశ తొలి కార్మిక శాఖ మంత్రి భారత్ పాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి దేశానికి విజయం సాధించిన గొప్ప దేశ భక్తుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆహార కోరత సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి గా వున్నప్పుడు ఫుడ్ ఇండియా కార్పొరేషన్ స్థాపించి దేశ ప్రజలకు ఆహారభద్రత కల్పించిన మహనీయుడు, దళితులలో అత్యున్నత స్థానాలను అధిరోహించిన గొప్ప నేత బాబు జగజీవన్ రామ్ అని మాజీ ఎమ్మెల్యే అన్నారు.
దళిత నాయకుడు జాంగారి రవి మాట్లాడుతూ, భారత దేశ ఉప ప్రధాన మంత్రి 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్సరాలు పార్లమెంట్ సభ్యులుగా, కార్మిక,రక్షణ వ్యవసాయ శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత,గొప్ప పరిపాలనాద్యక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జాంగారి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం,వైస్ చైర్మన్ అందే మోహన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, కృష్ణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి,జకారం చంద్ర శేఖర్,కేకే కృష్ణ,దామోదర్ రెడ్డి,బాధేపల్లి సిద్దార్థ,జాంగారి రవి, జేఏసీ నేత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పి శెట్టి కర్ణకర్, నేతలు పురుషోత్తం రెడ్డి, కొమ్ము కృష్ణ, కౌన్సిలర్స్ పెంటయ్య, దిలీప్ కుమార్,ముబరక్ , మల్లేష్ గౌడ్, సీతారాం,టీడీపీ నేత గంధం ఆనంద్,భాస్కర్ రెడ్డి,సర్పంచులు ఎంసి రాజు,నాగిల్ల వెంకటేష్, శివకుమార్ యాదవ్,జేఏసీ నేతలు ఎం జనార్ధన్, నర్సింహులు, దళిత ఉద్యగ సంఘాల నేతలు ఎర్ర నర్సింహులు, భేరి లింగం, టి ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపగా జంగయ్య,చినొల్ల అనంతయ్య, గొర్ల రాము,ఎర్ర నర్సింహులు,ఎర్ర లక్ష్మ య్య, బుచ్చన్న, అర్జున్ కుమార్,జంగయ్య,శివ రాములు, పెద్దముల్ ఎంఆర్వో భేరి వెంకటేష్ ప్రసాద్,రిటైర్ తహశీల్దార్ జగదీశ్వర్,నేతలు టీజీ శ్రీనివాస్, కత్తి చంద్రశేఖర్ అప్పా,మేకల వెంకటేష్,దొడ్డి రవి,సిందం విటలయ్య,రాములు,శ్రీను నాయక్, అంజయ్య,అనంతయ్య, క్రాంతి కుమార్,శివ రాములు మంగలి బాలరాజు,రమేష్, దుస్కల్ రాజు,శివారెడ్డి సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ఉపాధ్యక్షుడు జిల్లా కార్యవర్గ సభ్యులను సన్మానించ కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన కూన శ్రీనివాస్ గౌడ్ కు అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిలుగా నియమితులైన రాము గౌడ్,జిమ్మీ దేవేంద కార్యదర్శిలుగా నియమితులైన మోటె శ్రీనివాస్ యాదవ్,బొబ్బ రంగారావు బుచ్చి రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన బాలప్ప,ఎర్వ వెంకట్ రమణా ను షాపూర్ నగర్ లోని నివాసంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్యవర్గ సభ్యులంతా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అదేవిధంగా కార్యకర్తలకుఅందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులని బడుగు,బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** 129 – సూరారం డివిజన్ సూరారం ప్రధాన రహదారిలో గల బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో నిర్వహించిన మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య ఆతిధిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులార్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులని బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని,వారి ఆశయ సాధన వైపుగా నేటి యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక సలహాదారులు కె. కిషన్ రావు, మద్దెల సత్యనారాయణ, కమిటీ సభ్యులు జేమ్స్, రామచందర్, ఎల్లయ్య, జేజారత్నం, నరసింహ,ప్రేమ్ కుమార్,అమర్ బాబు,బుచ్చయ్య, మీసాల బుచ్చయ్య,డేవిడ్, యాదయ్య, మల్లేష్,బిక్షపతి, గట్టు అశోక్, సత్తయ్య, మాజీ కార్పొరేటర్ జగన్,డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, పోలే శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ జగన్,సీనియర్ నాయకులు వారాల వినోద్, యూసుఫ్,గుబ్బల లక్ష్మీ నారాయణ, ప్రభాకర్,కోలా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టను స్థాపించింది సిపిఐ పార్టీనే

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్..




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే సిపిఐ పార్టీ స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి అలాగే సిపిఐ చేసిన పోరాటాలను ప్రచారం చేయడానికి నిర్వహిస్తున్నటువంటి ఇంటింటికి సిపిఐ కార్యక్రమం లో భాగంగా రెండవ రోజు జగద్గిరిగుట్టలోని బీరప్ప నగర్ మరియు దేవమ్మ బస్తిలో గల్లి గల్లి తిరుగుతూ,సిపిఐ చేసిన కార్యక్రమాలను అదేవిదంగా ప్రజా సమస్యలను వివరించే కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధికారంలో ఉన్నా లేకపోయినా సిపిఐ పార్టీ కొన్ని లక్షల ఎకరాలను భూములు లేని పేద వాళ్లకు పంచిన చరిత్ర సిపిఐ కె ఉన్నదని దున్నేవానికే భూమి అనే నినాదంతో భూ పోరాటాలను నిర్వహించి ఇండ్లు లేని నిరుపేదలను సమీకరించి ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలను పాతి గుడిసెలను వేయించిన చరిత్ర కేవలం సిపిఐ పార్టీకే ఉన్నదని అన్నారు. అలా గుడిసెలు వేయించిన ప్రాంతమే నేటి జగద్గిరిగుట్ట అని అన్నారు. ఈ జగద్గిరిగుట్ట నేడు మినీ ఇండియా గా విరాజిల్లుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు అలాగే రాష్ట్రంలోని వివిధ జిల్లాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నరు. అంటే దానికి కారణం గతంలో సిపిఐ చేసిన పోరాటాల వల్లనే ఇది సాధ్యమైందని కొనియాడారు. జగద్గిరిగుట్టలో కొత్తగా వచ్చిన వారికి ఈ చరిత్ర తెలియదనీ అలాంటి చరిత్రను తెలియజేయడానికిఈకార్యక్రమంఉపయోగపడుతుంద ని అదేవిధంగా అన్ని బస్తీలలో మరోసారి సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని కావున ప్రజలందరూ తమ సమస్యలను సిపిఐ పార్టీకి తెలియజేస్తే రానున్న రోజుల్లో పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ పాదయాత్ర సందర్భంగా బస్తీలలోని అనేక మంది ప్రజలు తమ తమ అభిప్రాయాలను పార్టీ నాయకులకు చెబుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల కార్యదర్శి కే స్వామి,మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, సహయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, న్యాయవాది సత్యనారాయణ, శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి కే వెంకటేష్, వీరస్వామి కొండయ్య,రాజు నాగేశ్వరి చంద్రయ్య బాలరాజు ఇమామ్ సామెల్ ఆశయ పీటర్ తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

### రాజేంద్రనగర్ లో గులాబీ జెండా ఎగరడం ఖాయం... మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### గ్రామ కమిటీ అధ్యక్షులుగా చౌట మహేష్ యాదవ్ కి నియామకం





**రాజేంద్రనగర్,(ప్రజావినికిడి): ఏప్రిల్ 05,** బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నర్కుడ గ్రామంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్,శంషాబాద్ మండల్ మాజీ జడ్పిటిసి బుర్కుంట సతీష్ సమక్షంలో నర్కూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా గ్రామ కమిటీ అధ్యక్షులుగా చౌట మహేష్ యాదవ్ కి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి, మండల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రాజశేఖర్ గౌడ్, చౌదర్ గూడ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము గోపాల్ పాల్గొన్నారు. నూతన కమిటీ వివరాలు: అధ్యక్షులుగా మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు లింగం శ్రీశైలం, మంకాల వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి చెంగలి సాయికృష్ణ,కోశాధికారి కూరగాయల కృష్ణ, సోషల్ మీడియా యువజన విభాగం అధ్యక్షులుగా ఉదయ్ గౌడ్, ఉపాధ్యక్షులు సంతపురి రఘు, బీసీసెల్ అధ్యక్షుడుగాజుల సతీష్, ఉపాధ్యక్షుడు బూర్కుంట రాకేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంఏ భారీ
ఉపాధ్యక్షుడు హర్షద్ మీర్జాప్రధాన కార్యదర్శి ఎండీ కమరుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, ఉపాధ్యక్షుడు సుధాకర్,ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని,పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బూర్కుంట మహేష్,గడ్డి జ్ఞానేశ్వర్, పులిమామిడి శ్రీనివాస్,పల్లె దేవేందర్,కొండ అరవింద్, రామారావు,నీరటి ఎన్.ఎస్.రాజు, పాశం మురళి, కొండ అఖిల్, నరసింహచారి, రాజు చారి, అజయ్ నాయక్, చంటి నాయక్, అభి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# శంషాబాద్ లో ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ చౌరస్తాలో ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు



**శంషాబాద్,(ప్రజావినికిడి)**

పురపాలక పరిధిలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని ఆదివారం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి..

సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారుఈ కార్యక్రమంలో శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొలన ప్రదీప్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,

బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శమని అన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు.అలాగే ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చిన్నగండు రాజేందర్, కోణమొల్ల శ్రీనివాస్,బి.మల్లేశ్ ముదిరాజ్, వీరమల్ల హన్మంత్ ముదిరాజ్, రాచమల్ల జయసింహ,గుంటి చరణ్,ఆర్. రమేశ్, బాత్కు మహేశ్ యాదవ్, పరందములు, పోతుగంటి ప్రభాకర్,బక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం

### పోరాటాల పార్టీకి ప్రజల ఆదరణ - సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు




**ప్రజావినికిడి, (శంషాబాద్):ఏప్రిల్ 05,** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూపోరాటాల పార్టీ సిపిఐ పార్టీ అని ప్రజలు ఆదరించి అండగా నిలబడుతున్నారని అన్నారు.ప్రతి వారు పోరాటాల పార్టీకి అండగా నిలచి ఉంటామని సపోర్టు చేస్తూ ఆర్థికంగా సహకారం అందిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అన్నారు.శంషాబాద్ మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా షాప్ టు షాప్ తిరుగుతూ,పార్టీ కరపత్రాలు అందిస్తూ సిపిఐ చేసిన పోరాటాలను గుర్తు చేసి విరాళాలు కోరితే ప్రతి ఒక్కరు అండగా ఉంటామని ఆదరిస్తున్నారు అని పర్వతాలు తెలిపారు.శంషాబాద్ మండల కార్యదర్శి యాదగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతాలు పాల్గొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయకుండా ఓట్లు వేసిన పాపానికి ప్రజలపై పన్నులు వేసి ధరలు పెంచుతూ వారి బ్రతుకులను మరింత దుర్భరం చేస్తున్నారని ఆయన విమర్శించారు.రాబోయే కాలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ అండగా నిలుచుంటుందని తెలిపారు.ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దీనికి మండల ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నరగిరి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలక రాజు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరేష్ నాయక్ మల్లయ్య.పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైతన్యపురిలో హిందూ సమ్మేళనం.. సమాజ ఐక్యతకు దోహదం





**చైతన్యపురి, ఏప్రిల్,5 (ప్రజా వినికిడి):** చైతన్యపురి డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. భవాని నగర్, ద్వారకాపురం, విద్యుత్ నగర్, న్యూ దిల్‌సుఖ్ నగర్,వికాస్ నగర్ కాలనీలకు చెందిన సభ్యులు ఐక్యంగా కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా హిందూ సంప్రదాయాలు, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రముఖులు ప్రస్తావించారు. సమాజంలో ఐక్యత,పరస్పర సహకారం, సాంస్కృతిక చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. యువత సనాతన ధర్మం పట్ల అవగాహన పెంపొందించుకుని సమాజ నిర్మాణంలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న "చైతన్యపురి డివిజన్ "బీఆర్ఎస్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి" మాట్లాడుతూ... సమాజంలో సాంప్రదాయ విలువలను నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. హిందూ ప్రచారకులు వెంకట నివాస్ కూడా హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరు చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్లు నర్సింహా గుప్తా, విట్టల్ రెడ్డి,హిందూ కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, రమాచారి, రాఘవేందర్, సంతోష్,శ్యామ్, శోభారాణి, శేషకుమారి, వినోద్,చిన్న తదితరులు కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు హాజరై ఐక్యతను ప్రదర్శించారు.

# ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, చంద్రశేఖర్ రెడ్డి





**వనస్థలిపురం, ఏప్రిల్, 5 (ప్రజా వినికిడి)** ఈస్టర్ సందర్భంగా మిత్రులు రోషన్, సునిల్ ఆహ్వానం మేరకు వనస్తలిపురంలోని బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన కార్యక్రమంలో వనస్తలిపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవన్నతో కలిసి పాల్గొన్న చైతన్యపురి బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చింటు,పులి కిరణ్,నరేష్,రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రీస్తు పునరుత్థాన ఆరాధన కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి




**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన క్రీస్తు పునరుత్థాన ఆరాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఈస్టర్ యేసుక్రీస్తు పునరుత్థానాన్ని (చనిపోయి తిరిగి లేవడం) జరుపుకునే పవిత్రమైన పండుగ.ఇది ఆశ,నూతన జీవితం దేవుని ప్రేమకు చిహ్నం.మరణంపై జీవం సాధించిన విజయానికి ప్రతీకగా,ఈస్టర్ విశ్వాసులకు కొత్త నిరీక్షణను,సంతోషాన్ని మరియు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని ఇస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ మరియు పలువురు క్రైస్తవ సభ్యులు డాక్టర్.కె.వి.ఎన్.జాకబ్,దేవానంద్, బి.వి.ప్రసాద్,సురేష్, ఎపాఫ్రా,ఏసుపాదం,సుదర్శన్, ఎన్.రంగారావు,జోసఫ్,సన్నీ,ఇస్సాకు,జాన్ తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు హాజరై

# నివాళులు అర్పించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి







**హైదరాబాద్,(ప్రజావినికిడి):**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.ఆదివారం హైదరాబాద్ లో ని నాంపల్లిలో జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలు, దురాచారాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు.స్వతంత్ర భారతదేశ తొలి దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, తదనంతరం రాజకీయాలలో ఎదుగుతూ, కేంద్ర వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా సేవలందించి,ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని తెలిపారు. దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు.బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాలకు రిజర్వేషన్ల అమలులో కీలక పాత్ర పోషించారని తెలిపారు కార్మిక, వ్యవసాయ,రక్షణ మంత్రిగా,ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కొరకు మనం అందరం కలిసి పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామరావు,దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు నై సర్కారుకు సై ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న బాలికల సంఖ్య



**కర్నూలు:** ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు ఎక్కువగా ఉన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలను పరిశీలించినా, విద్యార్థినుల సంఖ్య అధికంగానే కనిపిస్తోంది. ఓ వైపు విద్య పై సమాజంలో అవగాహన పెరుగుతోంది. మరోవైపు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల వల్ల బాలికా విద్యకు ఇచ్చే ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోంది. మన విద్యా వ్యవస్థలో మరో ఆసక్తికరమైన అంశం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో బాలురు కంటే బాలికల సంఖ్య గణనీయంగా ఉంది. ఫలితంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో బాలికల కంటే బాలురు సంఖ్య అధికంగా ఉంటుంది. ఇది మన సమాజంలో నెలకొని ఉన్న ఆర్థిక పరిస్థితులు, ఆలోచనలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రాథమిక స్థాయిలో బాలబాలికల మధ్య వ్యత్యాసం తక్కువగానే ఉన్నప్పటికీ ఉన్నత పాఠశాల స్థాయికి వెళ్లేసరికి ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు సంఖ్య, ప్రైవేటు బడుల్లో బాలుర సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఎయిడెడ్?లో కలిపి ఈ సంవత్సరం బాలికలు 17.34 లక్షల మంది చేరగా, కేవలం 15.47 లక్షల మంది బాలురు మాత్రమే చేరారు. దీనికి విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బాలుర సంఖ్య 19.81 లక్షల మంది ఉండగా, 15.59 లక్షల మంది బాలికలు చదువుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో ఆసక్తికరమైన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాలల్లో అత్యధికంగా విద్యార్థినులు చదువుతున్నారు. ఒక్క ఎమ్మిగనూరులోని మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాలలో 3,323 మంది విద్యార్థులు ఉన్నారు. డోన్ బాలికల ఉన్నత పాఠశాలల్లో 1,137 ఉండగా, ఆదోని బాలికల ఉన్నత స్కూల్లో 1,724 మంది అమ్మాయిలు చదువుతున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా బాలికలు చదువుతున్న పాఠశాలగా ఎమ్మిగనూరు నిలిచింది. దీనికి సమీపంలోని బీసీ సంక్షేమ వసతి గృహం నుంచే సుమారు 500 మంది విద్యార్థినులు వస్తుండటం గమనార్హం. ప్రతి ఏడాది కొత్త ప్రవేశాలు 800 మందికి పైగా పొందుతున్నారు. ఏ తరగతి గదిని చూసినప్పటికీ విద్యార్థినులతో కిక్కిరిసి కనిపిస్తోంది. బాలికలకు ప్రత్యేకంగా ఉండడంతో తల్లిదండ్రులు ఇక్కడ ప్రవేశాలకు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారు. ఈ పాఠశాలలోను కూడా అనేక సమస్యలు విద్యార్థిలను వేధిస్తున్నా యి. విద్యార్థులు ఎదుర్కొ ంటున్నా సమస్యలు:- ఎమ్మిగనూరు బాలికల ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల కొరత ఉంది. దీంతో విద్యార్థినులు వరుసలో నిల్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 50 సెక్షన్లకు గానూ ప్రతి సెక్షన్‌కు ఒక తరగతి చొప్పున 50 గదులు అవసరం అవుతుంది. కానీ ఇక్కడ ప్రస్తుతం 35 మాత్రమే అందుబా అసంపూర్తిగా వదిలేశారు. ప్రస్తుతం వాటిని తరగతు లను చెట్ల కింద, వరండాలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ల్యాబ్?లు, లైబ్రరీల కోసం మరిన్ని గదులు కావాల్సి ఉంది. దీంతో ప్రస్తుతం వీటిల్లోనూ తరగతులు నిర్వహిస్తున్నా రు. భోజనశాల, వంటలు చేసేందుకు ప్రత్యేక గదుల కొరత ఉంది. దీంతో పిల్లలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ బడులపైనే మక్కువ: ప్రభుత్వం ప్రత్యేకంగా బాలికల కోసం ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో వారికి హాస్టల్ సదుపాయం, అలాగే ప్రత్యేకంగా బాలికల కోసం సంక్షేమ వసతి గృహాలను కూడా ప్రవేశ పెట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా బాలికల విద్య పట్ల అవగాహన క్రమంగా పెరుగుతోంది. ఉచిత పాఠ్య పుస్తకాలు, విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తల్లిదం డ్రులను ఎంతోగానో ఆకటు ్టకుంటున్నాయి. అన్ని సదుపాయాలతో ఆవాని ాలకు సమీపంలోనే ప్రభుత్వ బడులు ఉండడం కూడా ఇందుకు గల మరో కారణంగా చెప్పచ్చు. ఇప్పటికీ సురక్షితం కాదని కొందరూ భావిసు ్తన్నారు: ఆర్థిక పరిస్థితుల కారణంగా కొంతమ ంది అమ్మాయిలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారు. బాలురును మాత్రం ప్రైవేటు బడులకు పంపిస్తున్నారు. అమ్మాయిలను వసతి గృహాల్లోనే ఉంచుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివించడాన్ని ఇప్పటికీ సురక్షితం కాదని కొందరూ భావిస్తున్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతం, మరికొన్ని ఇతర ప్రాంతాల్లో బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్నాయి. దీంతో వారిని ఎంత చదివించినా పెళ్లి చేసి, పంపించాలి అనే దృక్పథం నేటికీ కొనసాగుతోంది. ప్రాథమిక స్థాయిలో ఫీజులు తక్కువగా ఉండటం వల్ల కొంతమంది బాలికలను ప్రైవేటు బడుల్లో జాయిన్ చేయిస్తు న్నారు. తర్వాత అధిక ఫీజులతో ప్రభుత్వ ఉస్కూళ్లల్లోనే అమ్మాయిలను చేర్పిస్తున్నారు.

## జగన్‌ను చూస్తే తుగ్లక్ గుర్తొస్తున్నారు: మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి, ఏప్రిల్ 5:** వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తుగ్లక్ పేరు వినడం తప్ప.. చూడలేదని, జగన్‌ను చూస్తే తుగ్లక్ గుర్తొస్తున్నారని అన్నారు. ప్రజలు జగన్ తీరు చూసే ఎన్నికల్లో ఆ తీర్పు ఇచ్చారని చెప్పారు. 3 రాజధానుల పేరుతో జగన్ మూడు ముక్కలాట ఆడారంటూ మండిపడ్డారు. తాను చెప్పింది అందరూ వినాలనే ధోరణిలో జగన్ ఉన్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై ప్రజలకు అపార నమ్మకం ఉందని పేర్కొన్నారు. మంత్రి పార్థసారథి ఆదివారం మంగళగిరిలో మీడియాతో మాట్లాడుతూ.. 'చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు రాజధానికి స్వచ్ఛందంగా భూములిచ్చారు. రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా?. రాబోయే రోజుల్లో వైసీపీకి పుట్టగతులు లేకుండా చేస్తారు' అని అన్నారు. ఆ మాట పలకడానికి జగన్ అనర్హుడవైసీపీ అధినేత జగన్‌కు విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'తెలుగు జాతి, అమరావతిపై జగన్‌కి ఎందుకంత కక్ష? అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు.. అమరావతికి వ్యతిరేకం కాదన్నారు. అధికారంలోకి రాగానే 3 రాజధానులు అంటూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లో ఆగిపోయిన రాజధాని పనులన్నింటినీ ప్రారంభించాం' అని అన్నారు.

## ఏపీ తీర ప్రాంతంలో చేపల అక్రమ వేట.. తమిళనాడు బోట్లపై ఏపీ ప్రభుత్వం ఆగ్రహం



**నెల్లూరు:** ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో తమిళనాడు బోట్లు తిరగడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ అయినట్లు గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీ తీర ప్రాంతంలోని బంగాళాఖాతంలోకి ఆ రాష్ట్ర బోట్లు అక్రమంగా చొరబడి చేపల వేట చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తమిళనాడు బోట్లను ఎదుర్కొనేందుకు టాస్క్ ఫోర్స్‌ను రంగంలోకి దింపినట్లు మంత్రి వెల్లడించారు. మన రాష్ట్ర మత్స్య సంపదను తమిళనాడు మత్స్యకారులు కొల్లగొడుతున్నారని.. అందుకే ఆధునిక స్పీడ్ బోట్ల సహాయం తో టాస్క్ ఫోర్స్ గస్తీ కాస్తోందని పేర్కొన్నారు. మెరైన్ బోట్లు ద్వారా చేపల అక్రమ వేటకు అడ్డుకట్ట వేసేందుకు సీఎం చంద్రబాబు సర్కార్ చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తెచ్చి మరీ ఏపీ మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై ప్రతిపక్షం లేనిపోని ఆరోపణలు చేస్తూ అనుమానాలు సృష్టిస్తోందని మంత్రి కొల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జువ్వలదిన్నె హార్బర్ వద్ద సాగర్ డిఫెన్స్‌కి 7.5 ఎకరాలు మాత్రమే ఏపీ ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. పులికాట్‌లో పూడిక తొలగించేం దుకు చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. కృష్ణపట్నం పోర్ట్ వద్ద జెట్టీల ఏర్పాటుకూ చర్యలు తీసుకుం టున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఏపీ తీరంలో తమిళనాడు, పాండిచ్చేరి బోట్ల ఆగడాలు, అక్రమ చేపల వేటని అస్సలు ఉపేక్షించవద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని మెరైన్ ఐజీ గోపీనాథ్ తెలిపారు. దీంతో తీరంలో 24గంటలూ గస్తీ ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 4 బోట్లలో టాస్క్ ఫోర్స్ బృందాలు ముమ్మర గస్తీ కాస్తున్నట్లు ఆయన తెలిపారు. మరో 4 బోట్లు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఐజీ వెల్లడించారు. ఇటీవల కాలంలో మూడు ఇతర రాష్ట్రాల బోట్లని టాస్క్ ఫోర్స్ బృందాలు పట్టుకున్నట్లు తెలిపారు.

## నామమాత్రపు వేతనాలతో పనిచేయించుకోవడం 'శ్రమ దోపిడీయే' - ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

: ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు హైకోర్టు తీపికబురు చెప్పింది. అదే సమయంలో ప్రభుత్వ యంత్రాంగం అనుసరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మంజూరైన పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయకపోవడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, తాత్కాలిక పద్ధతిలో విద్యావంతులైన యువతను కారుచౌకగా నియమించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నామమాత్రపు జీతాలు ఇస్తూ వారి చేత పనిచేయించుకోవడం ముమ్మాటికీ 'శ్రమ దోపిడీ' కిందకే వస్తుందని ఈ మేరకు హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంలో ఏపీ పరిపాలన ట్రిబ్యునల్ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ ఉద్యోగుల సర్వీసులను తక్షణమే క్రమబద్ధీకరించాలని (రెగ్యులరైజ్) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కీలక తీర్పునకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శాశ్వత పోస్టుల్లో తాత్కాలిక నియామకాలా : వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగుల నియామకాలపై హైకోర్టు



కీలక వ్యాఖ్యలు చేసింది. "ప్రభుత్వంలో అనేక పోస్టులు మంజూరై ఉన్నాయి. ఆ ఖాళీలను ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలి. కానీ, ప్రభుత్వం అలా చేయడం లేదు. శాశ్వత ఉద్యోగుల స్థానంలో తాత్కాలిక, పొరుగు సేవలు (ఔట్ సోర్సింగ్), ఒప్పంద (కాంట్రాక్ట్) ప్రాతిపదికన సిబ్బందిని నియమించుకుంటోంది. ఇలా తాత్కాలికంగా తీసుకున్న ఉద్యోగుల చేత దశాబ్దాలుగా వెట్టిచాకిరీ చేయించుకుంటున్న ఘటనలు తమ దృష్టికి వస్తున్నాయి" అని న్యాయస్థానం ఆవేదన వ్యక్తం చేసింది. విద్యావంతులకు తీరని అన్యాయం : ఉన్నత చదువులు చదివిన యువతకు ప్రభుత్వం తక్కువ వేతనం చెల్లించడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. విద్యావంతులకు నామమాత్రపు వేతనాలు ఇవ్వడం దారుణమని వ్యాఖ్యానించింది. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న వారు, తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరితే ప్రభుత్వం రకరకాల సాకులు చెబుతోందని ఆక్షేపించింది. ఏళ్లు గడుస్తున్నా వారిని ఇంకా రోజువారీ వేతన ఉద్యోగులుగా చూడటాన్ని తప్పుబట్టింది. "ఏదో ఒకరోజు తమకు కచ్చితంగా న్యాయం జరుగుతుంది, తమ ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయి" అని ఆ తాత్కాలిక ఉద్యోగులు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారని కోర్టు సానుభూతి వ్యక్తం చేసింది. ఒక సంక్షేమ రాజ్యంలో ప్రభుత్వం ఓ ఆదర్శవంతమైన యజమానిలా వ్యవహరించాలని, ఇలా శ్రమ దోపిడీకి పాల్పడే తీరు ఏమాత్రం సరికాదని స్పష్టం చేసింది. రెండు నెలల్లోగా రెగ్యులరైజ్ చేయాల్సిందే! : ఈ కేసు విచారణ అనంతరం హైకోర్టు కీలక తీర్పును వెలువరించే సామంతలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. ఉద్యోగులసర్వీసును క్రమబద్ధీకరించడానికి నిరాకరిస్తూ గతంలో ఏపీ పరిపాలన ట్రిబ్యునల్ ఒక ఉత్తర్వు ఇచ్చింది. ఆ ఉత్తర్వులను హైకోర్టు ధర్మాసనం పూర్తిగా రద్దు చేసింది. పిటిషనర్లుగా ఉన్న తాత్కాలిక ఉద్యోగులందరి సర్వీసులను కేవలం రెండు నెలల (60 రోజులు) వ్యవధిలో క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుతో లబ్ధి పొందేది వీరే : హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పుతో పలువురు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండనున్నాయి. ప్రధానంగా ఈ కింది విభాగాల్లో పనిచేస్తున్న వారికి ప్రయోజనం దక్కనుంది. తెలుగు గంగ ప్రాజెక్ట్?లో దశాబ్దాలుగా తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న వర్క్ ఇన్‌స్పెక్టర్లు, టైపిస్టులు, ఇతర కేడర్ల ఉద్యోగులు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్?లో పనిచేస్తున్న టైపిస్టులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆఫీసు సబార్డినేట్లు, ట్రేసర్లు, వాచ్‌మెన్లు, డ్రైవర్లు తదితర తాత్కాలిక సిబ్బందికి ఈ తీర్పుతో శాశ్వత ఉద్యోగ హోదా దక్కనుంది.

## మాచర్ల పరువు హత్య కేసులో సీఐ సస్పెండ్ యువతిని పేరెంట్స్‌కు అప్పగించేందుకు లంచం




**పల్నాడు జిల్లా** మాచర్ల పట్టణంలో జరిగిన పరువు హత్య కేసులో సంచలనవిషయాలు బయటికి వస్తున్నాయి. పెళ్లి కుదిర్చిన తర్వాత.. ప్రేమించిన వాడి కోసం తన కుమార్తె పారిపోయి ప్రేమ పెళ్లి చేసుకోవడాన్ని తట్టుకోలేని ఓ తండ్రి.. పోలీసులకు ఫిర్యాదు చేసి.. తన కుమార్తెను వెనక్కి తీసుకెళ్లాడు. ఆ తర్వాత ఆమె ఆత్మహత్య చేసుకుందని పేర్కొనగా.. పోస్టుమార్టంలో హత్యగా తేలింది. దీంతో ఈ కేసులో దర్యాప్తు జరిపిన పోలీసులు.. తండ్రే హంతకుడు అని.. ప్రేమ పెళ్లి చేసుకోవడం తట్టుకోలేక పరువు హత్యకు పాల్పడ్డాడని గుర్తించారు. అయితే ప్రేమ పెళ్లి చేసుకున్న యువతిని. తిరిగి తల్లిదండ్రులకు అప్పగించేందుకు మాచర్ల టౌన్ సీఐ.. ఆమె తండ్రి వద్ద లంచం తీసుకున్నారని ఆరోపణలు రాగా.. విచారణ జరిపి ఉన్నతాధికారులు అతడిపై సస్పెన్షన్ వేటు వేశారు. మాచర్లకు చెందిన చంద్రశీను, గంగ దంపతుల కుమార్తె అయిన చౌడేశ్వరి.. జమ్మలమడకకు చెందిన నాగరాజును ప్రేమించింది. ఈ క్రమంలోనే వారి ప్రేమను అంగీకరించని.. చంద్రశీను తన కుమార్తెకు వేరే వ్యక్తితో పెళ్లి చేయాలని నిర్ణయం తీసుకున్నాడు. ఇక చౌడేశ్వరి నిశ్చితార్థానికి ఏర్పాట్లు చేయగా.. ఇష్టం లేని పెళ్లి చేసుకోలేక ఆమె ఇంటి నుంచి పారిపోయింది. ఆ తర్వాత ప్రియుడు నాగరాజును పెళ్లి చేసుకుంది. అయితే అది నచ్చని చంద్రశీను.. తన కుమార్తె చౌడేశ్వరి తన ఇంట్లో నుంచి బంగారం, నగదు తీసుకుని పారిపోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. నాగరాజు, చౌడేశ్వరి ఆచూకీని గుర్తించిన పోలీసులు. వారిని చంద్రశీనుకు అప్పగించారు. అయితే తన కుమార్తెను తనకు అప్పగిస్తే.. లంచంగా భారీగా డబ్బులు ఇస్తానని మాచర్ల సీఐ వెంకటరమణతో చంద్రశీను బేరం కుదుర్చుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. లంచం కోసం సీఐ వెంకటరమణ.. చౌడేశ్వరిని బలవంతంగా తల్లిదండ్రులకు అప్పగించాడని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే గత నెల 18వ తేదీన చంద్ర శీను.. అతడి మేనల్లుడు పచ్చిపాల శీను కలిసి.. నిద్రపోతున్న చౌడేశ్వరిని దిండుతో ఊపిరి ఆడకుండా చేసి హతమార్చారు.
ఆ తర్వాత చౌడేశ్వరి ఆత్మహత్య చేసుకుందని అంద్న మ్మంచే ప్రయత్నం చేశారు. చివరికి పోలీసులు చౌడేశ్వరి మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించగా.. ఆమెను హత్య చేసినట్లు తేలింది. దీంతో పరువు కోసం ఆమె తండ్రే ఈ హత్య చేశాడని గుర్తించారు. అయితే ఈ పరువు హత్యలో సీఐ వెంకటరమణ పాత్ర ఉందని.. లంచం తీసుకుని ఆమెను తండ్రికి అప్పగించారనే ఆరోపణలు రావడంతో అతడి హస్తం కూడా ఉందని గుర్తించిన పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు సీఐ వెంకటరమణను సస్పెండ్ చేస్తూ.. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

## టెర్రర్ లింక్స్ కేసు.. కేసులో బలం లేదన్న నిందితుల తరపు న్యాయవాది..



**అమరావతి, ఏప్రిల్ 5:** ఉగ్రవాద సంస్థలకు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పోలీసులు విజయవాడకు చెందిన రెహ్మతుల్లా షరీఫ్, డానిష్, సొహైల్ బేగ్.. హైదరాబాద్‌కు చెందిన సయిదా బేగం.. బళ్లారికి చెందిన అబ్దుల్ సలాంలను కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. విచారణ ఈ రోజు (ఆదివారం)తో ముగుస్తుంది. ఐదవ రోజు కస్టడీలో భాగంగా ఏటీఎస్, ఎన్ఐఏ ఇంటెలిజెన్స్ అధికారులు టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో ఐదుగురిని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిందితుల తరపు న్యాయవాది సలీం మాట్లాడుతూ.. 'ఈ రోజుతో ఐదుగురి కస్టడీ ముగుస్తుంది. టెర్రర్ లింక్స్ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతుంది. కేసులో ఎటువంటి బలం లేదు. పోలీసులు ఫారిన్ హ్యాండ్లర్ గురించి కూడా విచారిస్తున్నారు. అరెస్టయిన వాళ్లంతా నిరుపేదలు. వాళ్లు టెర్రరిజం వైపు వెళ్లాలని అనుకోలేదు. రాడికల్ భావజాలానికి మాత్రమే ఆకర్షితులయ్యారు. కేరళలో ఐఎస్ఐఎస్ జెండాలు ఉన్న టీ షర్ట్స్ వేసుకున్న కేసులో నిందితులను నిర్దోషులుగా తేల్చి విడుదల చేశారు. ఈ కేసులో వీళ్లు పోస్టులు మాత్రమే పెట్టారు. ఎటువంటి దేశ వ్యతిరేక చర్యలకు దిగలేదు' అని అన్నారు.

## అల్లూరి జిల్లాలో భూకంపం.. భయంతో పరుగులు తీసిన జనం



**అమరావతి :** ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో భూకంపం () వచ్చింది. శనివారం రాత్రి 11:30 గంటలకు అరకు వ్యాలీ, పాడేరు, పెదబయలు, హుకుంపేట , ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 4.4గా నమోదైంది. . దీని ప్రభావంతో విశాఖపట్నంలోని స్వల్ప ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఎన్నడూలేని విధంగా ఒక్కసారిగా భూమి కంపించడంతో భయాందోళనకు గురయ్యామని, భయంతో ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశామనిస్థానికులు చెబుతున్నారు. కాగా, అరకు--పాడేరు ప్రాంతం సిస్మిక్ జోన్ పరిధిలో ఉండటంతో ఇలాంటి ప్రకంపనలు అప్పుడప్పుడు సహజమేనని నిపుణులు చెబుతున్నారు.

## మావిగన్‌పై అంత ప్రేముంటే.. సీఆర్డీఏను ఎందుకు రద్దు చేయాలనుకున్నారు జగన్

**అమరావతి, ఏప్రిల్ 05:** మావిగన్ పేరు ప్రతిపాదనతో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కామెడీ పీస్‌గా మారిపోయారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ వ్యంగంగా అన్నారు. ఆదివారం అమరావతిలో కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఏపీ సీఆర్డీఏ మ్యాప్ చూస్తే.. సీఎం చంద్రబాబు నాయుడి విజన్ ఏమిటో జగన్ రెడ్డికి అర్ధమవుతుందన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు అమరావతికి అనుకూలంగా ఉంటే.. వైఎస్ జగన్ ఒక్కరే వ్యతిరేకంగా ఉన్నారని గుర్తు చేశారు. అమరావతిపై ఉన్న కడుపు మంటతోనే జగన్ మావిగన్ పేరు ప్రతిపాదన చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కోరిక మేరకు అమరావతి తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించామని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో



రూపొందించిన చట్టాలు.. రాష్ట్రాలకు మార్చే హక్కు లేదని వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. బిల్లు, తీర్మానానికి గల వ్యత్యాసాన్ని తెలుసుకోవాలంటూ వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. జగన్ కుట్రలను గ్రహించాలని రాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా పట్టాభిరామ్ స్పష్టం చేశారు. అభివృద్ధి పాఠాలు జగన్ దగ్గర నేర్చుకోవాల్సిన పని కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. 2014లోనే కృష్ణా, గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం అభివృద్ధికి చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించారని వివరించారు. 2015 సెప్టెంబర్ 22వ తేదీన అందుకు సంబంధించిన జీవో నెం.207 ద్వారా సీఆర్డీఏ చట్టం రూపొందించి ఈ ప్రాంత అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రణాళికలు రచించారని గుర్తు చేశారు.

# రూ.7.20 కోట్లు పెట్టినందుకు వడ్డీతో సహా చెల్లించేస్తున్నాడు..



ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ అదృష్టం మామూలుగా లేదు. ముఖ్యంగా ఆ జట్టు నమ్ముకున్న యువ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన మాయాజాలంతో గుజరాత్ టైటాన్స్ నోటికాడ ముద్దను లాగేసుకున్నాడు. గత రెండు సీజన్లలో ఫామ్ లేక ఇబ్బంది పడ్డ ఈ స్పిన్ మాంత్రికుడు, ఇప్పుడు రాజస్థాన్ జెర్సీలో సింహంలా గర్జించాడు. గుజరాత్ చేతుల్లో ఉందనుకున్న మ్యాచ్‌ను తన 4 వికెట్ల స్పెల్‌తో ఒక్కసారిగా మలుపు తిప్పాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ పోరులో గుజరాత్ టైటాన్స్ 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చాలా ధీమాగా కనిపించింది. ముఖ్యంగా సాయి సుదర్శన్ 73 పరుగులతో క్రీజులో పాతుకుపోయి మ్యాచ్‌ను గుజరాత్ వైపు తిప్పేస్తున్నాడు. ఆ సమయంలో బంతిని అందుకున్న రవి బిష్ణోయ్, తన గూగ్లీలతో మాయ చేశాడు. వరుసగా రెండు వికెట్లు తీసి గుజరాత్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. మొత్తం 4 ఓవర్లలో 41 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా సెట్ బ్యాటర్ సాయి సుదర్శన్ వికెట్ తీయడమే ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్ అని చెప్పాలి.మ్యాచ్ అనంతరం బిష్ణోయ్ తన మనసులోని మాటను పంచుకున్నాడు. “గత సీజన్ నాకు చాలా కష్టంగా గడిచింది. నా లెంగ్త్ విషయంలో చిన్న పొరపాటు జరిగినా బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లు బాదేవారు. అందుకే ఈసారి ఆఫ్-సీజన్‌లో నా బౌలింగ్ లెంగ్త్ మీద, శారీరక దృఢత్వం మీద చాలా వర్కౌట్ చేశాను. డొమెస్టిక్ క్రికెట్ ఆడి నా తప్పులను సరిదిద్దుకున్నాను. ఈరోజు నేను వైవిధ్యంగా బౌలింగ్ చేయడం వల్లే బ్యాటర్లు తడబడ్డారు” అని వివరించాడు. బిష్ణోయ్ ప్రదర్శన వల్ల రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండో విజయం నమోదు చేసి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌కు చేరుకుంది.

# తగలరాని చోట బంతి తగిలే.. కన్నీళ్లు పెట్టిన మహ్మద్ సిరాజ్

రాజస్థాన్ రాయల్స్ జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో అశోక్ శర్మ వేసిన మొదటి బంతిని యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ బలంగా బాదాడు. ఆ బంతి బ్యాట్ అంచుకు తగిలి బౌండరీ వైపు వేగంగా దూసుకెళ్లింది. వెనక వైపు ఫీల్డింగ్ చేస్తున్న మహ్మద్ సిరాజ్ ఆ బంతిని అడ్డుకోవడానికి తన ప్రాణాలను పణంగా పెట్టి గాలిలో దూకాడు. బంతిని ఆపే క్రమంలో అతను మైదానంలోనే పల్టీలు కొడుతూ బౌండరీ అవతల పడిపోయాడు. నొప్పితో విలవిలలాడిన సిరాజ్..బంతిని ఆపినప్పటికీ, సిరాజ్ కిందపడిన విధానం చూస్తే ఏదో పెద్ద ప్రమాదమే జరిగినట్లు అనిపించింది. బంతి మీద పడి దొర్లడంతో అతని శరీరానికి తీవ్రమైన గాయం తగిలింది. భరించలేని నొప్పితో సిరాజ్ అక్కడే కుప్పకూలిపోయి ఏడవడం ప్రారంభించాడు. వెంటనే జట్టు వైద్యులు మైదానంలోకి వచ్చి అతనికి ప్రాథమిక చికిత్స అందించారు. సిరాజ్ ముఖంలో కనిపిస్తున్న బాధను చూసి క్రీడాకారులు, స్టేడియంలోని ప్రేక్షకులు ఆందోళనకు లోనయ్యారు. జట్టులో అత్యంత కీలకమైన బౌలర్ ఇలా గాయపడటం గుజరాత్ జట్టుకు పెద్ద దెబ్బగా భావించారు.సిరాజ్ మైదానాన్ని వీడటంతో అతను ఈ మ్యాచ్‌లో మళ్ళీ ఆడతాడా లేదా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి.



# మీరు లోన్ ఈఎంఐ చెల్లించకుంటే ఎంత పెనాల్టీ పడుతుంది?

బ్యాంకు పర్సనల్ లోన్, హోమ్ లోన్ తీసుకుంటే క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించడం తప్పనిసరి ఒక వేళ చెల్లించని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. అయితే మీరు ఒక నెల పాటు మీ గృహ రుణ జువీ×ని సకాలంలో చెల్లించలేకపోతే భయపడాల్సిన అవసరం లేదు. ఇది తరచుగా జీతం ఆలస్యం, ఊహించని ఖర్చులు లేదా వైద్య అత్యవసర పరిస్థితుల కారణంగా జరుగుతుంది. జువీ× గడువు తేదీ ముగిసిన వెంటనే బ్యాంక్ వ్యవస్థ మీ ఖాతాను గడువు ముగిసినట్లు చూపించడం ప్రారంభిస్తుంది. ప్రారంభంలో మీకు టెక్స్ట్ సందేశం లేదా ఇమెయిల్ ద్వారా రిమైండర్ అందుతుంది. ఆలస్యం మరికొన్ని రోజులు కొనసాగితే బ్యాంక్ కలెక్షన్ బృందం కాల్ చేసి కారణాన్ని విచారించవచ్చు.

ఈ ఆలస్యానికి బ్యాంక్ ఆలస్య చెల్లింపు ఛార్జీ లేదా జరిమానా వడ్డీని విధిస్తుంది. ఈ మొత్తం బ్యాంక్, రుణ ఒప్పందాన్ని బట్టి మారుతుంది. ఇది సాధారణంగా బాకీ ఉన్న జువీ×పై అదనపు వడ్డీగా జోడిస్తారు. ఆలస్యం ఎంత ఎక్కువగా ఉంటే ఛార్జ్ అంత ఎక్కువగా ఉంటుంది. ఆలస్యం జరిగితే వీలైనంత త్వరగా చెల్లించడం మంచిది.ఇది కూడా చదవండి: ఒక బ్యాంకులో ఎన్ని లక్షలు ఉంచాలో మీకు తెలుసా..? నియమాలు ఏంటిఒకే ఒక్క జువీ× ఆలస్యం వల్ల తమ క్రెడిట్ స్కోరు తగ్గుతుందని ప్రజలు తరచుగా భయపడతారు. అయితే




బ్యాంకులు సాధారణంగా జువీ× 30 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే మాత్రమే క్రెడిట్ బ్యూరోలకు సమాచారాన్ని నివేదిస్తాయి. మీరు ఒక నెలలోపు బ్యాలెన్స్‌ను తిరిగి చెల్లిస్తే దాని ప్రభావం పెద్దగా ఉండదు. అయితే, జువీ×లు పదే పదే ఆలస్యం అయితే, మీ జ×దీ×ూ స్కోరు వేగంగా పడిపోవచ్చు. భవిష్యత్తులో కొత్త రుణం పొందడం కష్టమవుతుందిబ్యాంకు ఆ ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకోగలదా?ఈఎంఐ మిస్ అయిన వెంటనే ఇంటిని లీగల్ నోటీసు లేదా స్వాధీనం చేసుకోవు. బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. వరుసగా 90 రోజులు చెల్లింపులు చేయకపోతేనే రుణాన్ని చీూాగా పరిగణించాలి. అప్పుడే తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభమవుతాయి. దీని అర్థం ఒక నెల పాటు చెల్లించకపోవడం వల్ల మీ ఇల్లు కోల్పోయే ప్రమాదం ఉండదు. కానీ నిరంతర నిర్లక్ష్యం ఖరీదైనది కావచ్చు.అటువంటి పరిస్థితిలో ఏమి చేయాలి?మీరు జువీ× మిస్ అయి ఉంటే మీ బ్యాంకును సంప్రదించి కారణాన్ని వివరించండి. జరిమానాతో సహా మొత్తాన్ని వీలైనంత త్వరగా తిరిగి చెల్లించడానికి ప్రయత్నించండి. సమస్య కొనసాగితే మీరు బ్యాంకుతో రీషెడ్యూల్ లేదా మారటోరియం వంటి ఆప్షన్‌ల గురించి బ్యాంకు సిబ్బందితో చర్చించవచ్చు.

# క్రెడిట్ కార్డు యూజర్లకు అలర్ట్ బిల్లుగా ముందుగా కడితే ఏం అవుతుంది?

ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా? బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి జ×దీ×ూ స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చుగడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా




పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది. బ్యాంకులు దానిపై గణనీయమైన వడ్డీని వసూలు చేస్తాయి. ఈ అలవాటు క్రమంగా గణనీయమైన అప్పుకు దారితీస్తుంది. మీ క్రెడిట్ స్కోర్‌పై దాని ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్లప్పుడూ పూర్తి బిల్లును చెల్లించండి.

# ఉప్పల్ లో రైజర్స్ ధమాల్



చాముండేశ్వర్‌నాథ్‌నుంచి ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ అవార్డు అందుకుంటున్న షమి

## లఖ్‌నవూ ఉత్కంఠ విజయం

## మెరిసిన పంత్.. వణికించిన షమి

## 5 వికెట్లతో హైదరాబాద్ చిత్తు


## క్లాసెన్, నితీశ్ పోరాటం వృథా



**హైదరాబాద్:** రిషభ్ పంత్ (50 బంతుల్లో 9 ఫోర్లతో 68 నాటౌట్) అర్ధ శతకంతో అదరగొట్టగా.. షమి (2/9) నిప్పులు చెరగడంతో.. ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) బోణీ చేసింది. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో లఖ్‌నవూ చేతిలో పరాజయం పాలైంది. తొలుత హైదరాబాద్ 20 ఓవర్లలో 156/9 స్కోరు చేసింది. క్లాసెన్ (41 బంతుల్లో 62), నితీశ్ కుమార్ (33 బంతుల్లో 56) అర్ధ శతకాలు వృథా అయ్యాయి. షమి, ప్రిన్స్, అవేశ్ ఖాన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. ఛేదనలో లఖ్‌నవూ 19.5 ఓవర్లలో 160/5 స్కోరు చేసి గెలిచింది. మార్‌క్రమ్ (45) రాణించాడు. హర్ష్ దూబే రెండు వికెట్లు పడగొట్టాడు. సన్‌రైజర్స్ పతనాన్ని శాసించిన షమి ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’గా నిలిచాడు.

ఒడిదొడుకులు ఎదురైనా..: లక్ష్యం కోసం బరిలోకి దిగిన లఖ్‌నవూకు ఓపెనర్లు మార్‌క్రమ్, మార్ష్ (14) తొలి వికెట్‌కు 37 పరుగుల భాగస్వామ్యంతో మెరుగైన ఆరంభాన్నిచ్చారు. మార్ష్‌ను మలింగ అవుట్ చేయడంతో.. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ పంత్ చిన్నచిన్న భాగస్వామ్యాలతో జట్టును గెలిపించాడు. రెండో వికెట్‌కు మార్‌క్రమ్‌తో కలసి 40 పరుగులు జోడించిన పంత్.. ఆయుష్ బదోని (12)తో మూడో వికెట్‌కు 35 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. పూరన్ (1) రనౌట్ కాగా.. సమద్ (16), ముకుల్ (2 నాటౌట్) సహకారంతో పంత్ జట్టును గెలుపు గీత దాటించాడు. ఆఖరి ఓవర్‌లో విజయానికి 9 పరుగులు కావాల్సి ఉండగా.. రిషభ్ మూడు బౌండ్రీలతో మ్యాచ్‌ను ముగించాడు.

టాప్ ధమాల్..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్.. షమి దెబ్బకు విలవిల్లాడింది. ఓపెనర్లు



అభిషేక్ (0), హెడ్ (7)ను అవుట్ చేసిన షమి ఆరంభంలోనే షాకిచ్చాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ (1)ను ప్రిన్స్ బౌల్డ్ చేయగా.. లివింగ్‌స్టోన్ (14)ను దిగ్వేష్ అవుట్ చేయడంతో హైదరాబాద్ 26/4తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఈ దశలో క్లాసెన్, నితీశ్ ఐదో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యంతో జట్టుకు గౌరవప్రద స్కోరు అందించారు. సన్‌రైజర్స్‌కు ఐదోవికెట్ లేదా అంతకంటే లోయర్ ఆర్డర్‌లో ఇదే అత్యధిక భాగస్వామ్యం. 2025లో మనోహర్-క్లాసెన్ జోడీ ఆరో వికెట్‌కు 99 పరుగులు చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# దూసుకెళుతున్న 'బైకర్'...

## థియేటర్‌లో స్క్రీన్ కు సాష్టాంగ ప్రమాణం చేసిన శర్వా...


యంగ్ హీరో శర్వానంద్ తన తాజా చిత్రం 'బైకర్'కు లభిస్తున్న ఆదరణ చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సినిమాకు వస్తున్న పాజిటివ్ టాక్‌తో ఆనందంలో మునిగిపోయిన ఆయన, థియేటర్‌లోని వెండితెరకు సాష్టాంగ నమస్కారం చేసి తన కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, శర్వానంద్ హీరోగా, సీనియర్ నటుడు డా. రాజశేఖర్ కీలక పాత్రలో నటించిన 'బైకర్' చిత్రం ఏప్రిల్ 3న విడుదలైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ డ్రామాకు తొలి షో నుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలో, చిత్ర బృందం ఆదివారం హైదరాబాద్‌లోని మూసాపేట శ్రీరాములు థియేటర్‌లో అభిమానులతో కలిసి సినిమాను వీక్షించింది.
హౌస్‌ఫుల్ థియేటర్‌లో ప్రేక్షకుల కేరింతలు, స్పందన చూసిన శర్వానంద్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సినిమా పూర్తయిన అనంతరం, స్క్రీన్ ముందుకు వెళ్లి సాష్టాంగపడ్డారు. తన కెరీర్‌కు జీవం పోసిన సినిమాకు, దానిని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఈ విధంగా ఆయన గౌరవం తెలిపారు. మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం కోసం శర్వానంద్ దాదాపు 22 కిలోల బరువు తగ్గడం గమనార్హం. ఇది తన కెరీర్‌లోనే ఉత్తమ చిత్రమని ఆయన ఇటీవల పేర్కొన్నారు.



# 'రణబాలి'లో జయమ్మగా రష్మిక..

## బర్త్‌డే వేళ అదిరిపోయే అప్‌డేట్!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ట్రీట్ ఇచ్చారు. ఆమె నటిస్తున్న పలు క్రేజీ ప్రాజెక్టుల నుంచి వరుస అప్‌డేట్లు వస్తుండగా, విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న 'రణబాలి' చిత్రం నుంచి వచ్చిన పోస్టర్, స్పెషల్ వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో రష్మిక పోషిస్తున్న 'జయమ్మ' పాత్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చిత్ర బృందం ఒక ప్రత్యేకమైన పోస్టర్, మేకింగ్ వీడియోను విడుదల చేసింది.
విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో 'రణబాలి' అనే భారీ పిరియాడిక్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత విజయ్, రష్మిక కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను అలరించడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు.
ఇప్పటికే 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' వంటి విభిన్నమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యన్, ఈసారి ఒక పవర్‌ఫుల్ పీరియాడిక్ కథతో రాబోతున్నారు. పుట్టినరోజున



# ట్రాక్ మార్చిన మెగా మేనల్లుడు !



మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ కెరీర్ గ్రాఫ్‌ను మరింత మెరుగు పరుచుకునే పనిలో పడ్డాడు. ఒకప్పుడు కేవలం కమర్షియల్ మాస్ మసాలా చిత్రాలకే పరిమితమైనా? తాజాగా రూట్ మార్చి కంటెంట్ ఈజ్ కింగ్ అనే సూత్రాన్ని పాటిస్తున్నాడు. రొటీన్ మాస్ కథలను పక్కన పెట్టి వైవిధ్యమైన స్క్రిప్టులను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్నాడు. ఈ మార్పు ఆయన కెరీర్‌లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికిందని చెప్పొచ్చు.-విరూపాక్ష- వంటి మిస్టిక్ థ్రిల్లర్ చిత్రంతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న తర్వాత సాయి తేజ్ ఆలోచనా విధానంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ూశ్రీంశీ =ఖుం - అంచనాలు ఇమేజ్‌ను వదిలి స్టార్లు బయటకు రావాలి ూంజవతీఅంవఎవత్ కేవలం స్టార్ డైరెక్టర్ల వెంట పడకుండా కొత్త ఆలోచనలు , ట్రెండింగ్ కాన్సెప్ట్‌ల తో అప్ డేట్ గా ఉన్న యువ దర్శకులను ప్రోత్సహిస్తున్నాడు. ప్రతిభ ఉన్న వారిని గుర్తించి వారికి అవకాశం కల్పిస్తూనే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. ప్రస్తుతం ఆయన కమిట్ అయిన ప్రాజెక్టులను చూస్తే? అవన్నీ విభిన్నమైన జోనర్లకు చెందినవే. ప్రస్తుతం రోహిత్ కె.పి దర్శకత్వంలో నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా -సంబరాల ఏటిగట్టు- పై ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదురోహిత్ కొత్త దర్శకుడైనా? తేజ్ ఎంతో కాన్ఫిడెండ్ గా ముందుకెళ్తున్నాడు. పక్కా హిట్ ప్రాజెక్ట్ గా హైలైట్ అవుతుంది. తాజా -క- సుజిత్-సందీప్ ద్వయంతో మరో కొత్త ప్రాజెక్ట్ లాక్ చేసిన సంగతి తెలిసిందే. యుగాలుగా బయటకు రాని రహస్యాలు, ఊహకందని శక్తులు అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ తో ఒక్కసారిగా ఆసక్తిని పెంచేసాడు. పురాణాలు, వైజ్ఞానిక కల్పన మేళవిస్తూ గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పంచడానికి సిద్ధమవుతున్నాడు. దీంతో సాయితేజ్ ఎంతగా అప్ డేట్ అయ్యాడు? అన్నది మరోసారి ప్రూవ్అయింది. టెక్నాలజీ , ట్రెండింగ్ అంశాలను కథలో జోడించే దర్శకులకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడుసినిమా మేకింగ్‌లో వస్తోన్న మార్పులను గమనిస్తూ గ్లోబల్ ఆడియన్స్‌కు సైతం రీచ్ అయ్యేలా తన చిత్రాలను ప్లాన్ చేసుకుంటున్నాడు. కేవలం ఫైట్లు, పాటలు మాత్రమే కాకుండా ప్రేక్షకులను సీటు అంచున కూర్చోబెట్టే స్క్రీన్ ప్లే ఉన్న కథలకే మొగ్గు చూపుతున్నాడు. దీంతో తేజ్ మార్కెట్ వాల్యూ కూడా గణనీయంగా పెరుగుతోంది. కేవలం నటనకే పరిమితం కాకుండా ప్రొడక్షన్ వాల్యూస్ , టెక్నికల్ అంశాల పట్ల కూడా సాయి తేజ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాడు. తన సినిమాల్లో పనిచేసే సాంకేతిక నిపుణుల ఎంపికలో కూడా ఆయన జోక్యం చేసుకుంటూ అవుట్‌పుట్ అత్యుత్తమంగా వచ్చేలా చూసుకుంటున్నాడు.
-సంబరాల ఏటిగట్టు- భారీ వసూళ్ల టార్గెట్ గా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ప్రేమకు ఇన్సూరెన్స్..


## ఆసక్తి రేపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' ట్రైలర్



'లవ్ టుడే' చిత్రంతో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తాజాగా విడుదల చేశారు. ప్రేమకు కూడా ఇన్సూరెన్స్ ఉంటే ఎలా ఉంటుందనే వినూత్నమైన కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. 2040 నాటి భవిష్యత్ ప్రపంచంలో ఈ కథ నడుస్తుంది. ఎవరు ఎవరితో కలిస్తే బాగుంటుందో తేల్చేందుకు ఎస్.జె. సూర్య 'హ×ఖ' అనే ఒక యాప్‌ను సృష్టిస్తారు. ఈ యాప్ కారణంగా ప్రేమలో విఫలమైన ఓ యువకుడి (ప్రదీప్ రంగనాథన్) కథే ఈ సినిమా. సోషల్ మీడియా పిచ్చితో ఉండే 'ధీమా' పాత్రలో కృతి శెట్టి, ఆమెను ప్రేమించే 'వైబ్ వాసు'గా ప్రదీప్ కనిపించారు. ట్రైలర్‌లో ప్రదీప్ రంగనాథన్ తనదైన ఎనర్జిటిక్ నటనతో ఆకట్టుకున్నాడు. "ఇప్పుడు ఒక యాప్ ఒప్పుకోలేదని బ్రేకప్ చెప్తున్నారా?" అంటూ అతను చెప్పే డైలాగ్ నేటి తరం ప్రేమ సంబంధాలపై సెటైర్‌గా ఉంది. "ఒక హార్ట్ చేయగలిగేది ఏ యాప్ చేయలేదని ప్రూవ్ చేస్తా" అనే డైలాగ్‌తో సినిమా ఉద్దేశాన్ని తెలియజేశాడు. ప్రదీప్, కృతి శెట్టిల మధ్య కెమిస్ట్రీ కొత్తగా ఆకట్టుకుంది.దర్శకుడు విఘ్నేష్ శివన్ ఎంచుకున్న ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్, ఎస్.జె. సూర్య నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు తెలుస్తోంది. అనిరుధ్ రవిచందర్ అందించిన నేపథ్య సంగీతం, రవి వర్మన్ కెమెరా పనితనం ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచాయి. నయనతార, ఎస్ఎస్ లలిత్ కుమార్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 10న తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది.

# కయాదు లోహర్, టొవినో థామస్ 'పళ్లిచట్టంబి' ట్రైలర్ రిలీజ్

మలయాళ హీరో టొవినో థామస్, యంగ్ బ్యూటీ కయాదు లోహర్ జంటగా నటించిన పిరియాడిక్ డ్రామా పళ్లిచట్టంబి. 1950లో కేరళలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. నౌఫల్, బ్రిజీష్, చాణక్య, చైతన్య, చరణ్ నిర్మించిన ఈ మూవీ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. డీజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 10న మలయాళం, తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది.



# మేఘాంశ్ శ్రీహరి కొత్త సినిమా 'ఆస్మాన్'.. ఘనంగా ప్రారంభం

విలక్షణ నటుడు స్వర్గీయ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా 'ఆస్మాన్' అనే కొత్త చిత్రం శనివారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. శ్రీ క్లింకార సెల్యులాయిడ్స్ పతాకంపై వెంకటేష్ కొండారు, శ్రీకాంత్ మన్నెం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ నందన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యువ కథానాయకులు సాయి దుర్గ తేజ్, సందీప్ కిషన్, విష్వక్సేన్, నార్నె నితిన్, రోషన్ కనకాల, తిరువీర్, నటి/నిర్మాత నిహారిక కొణిదెల ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు. ముహూర్తపు సన్నివేశానికి సాయి దుర్గ తేజ్ క్లాప్ కొట్టగా, సందీప్ కిషన్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిహారిక కొణిదెల చిత్ర యూనిట్‌కు స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ.. తన సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన సాయి తేజ్, సందీప్ కిషన్, నిహారిక సహా అందరికీ ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడు రామ్ నందన్ అద్భుతమైన కథ చెప్పారని, ఈ చిత్రంతో తాము బ్లాక్‌బస్టర్ కొట్టబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.
దర్శకుడు రామ్ నందన్ మాట్లాడుతూ.. "తెలుగులో 'ఆస్మాన్' నా తొలి చిత్రం. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన నిర్మాతలకు



ధన్యవాదాలు. ఇది ఒక సీట్ ఎడ్జ్ థ్రిల్లర్. మూడు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ పూర్తి చేస్తాం" అని వివరించారు.
నిర్మాత వెంకటేశ్ కొండారు మాట్లాడుతూ.. "మూడేళ్లుగా మంచి కథ కోసం ఎదురుచూస్తున్నాం. దివంగత కోడి రామకృష్ణ గారి శిష్యుడైన రామ్ నందన్ ఏడాది క్రితం ఈ కథ చెప్పారు. ఆయన గతంలో అరబిక్ సినిమాకు కూడా దర్శకత్వం వహించారు. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ కథకు మేఘాంశ్ సరిగ్గా సరిపోతారని భావించాం. మే నెల నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం" అని తెలిపారు.
మరో నిర్మాత శ్రీకాంత్ మన్నెం మాట్లాడుతూ.. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందిస్తుండగా, షోయబ్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613